
రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు రైతులు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, జులై 18(ప్రభన్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన షాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌కు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతులు కార్యకర్తలతో కలిసి సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉండి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు లక్ష రూపాయల రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తారని రైతులకు ఆయన తెలిపారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఒక్క విడతలు 31 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఆగస్టు 15 వరకు మొత్తం రుణమాఫీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ లలో ఇదివరకే అమలవుతున్నాయని, ఒకటి రెండు పథకాలు త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి ప్రజల మీద అప్పు భారం మోపిందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కిందని తెలిపారు. ఇచ్చిన ప్రతి పథకాలను అమలు చేసి పేద ప్రజలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ దేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఎంపీడీవో అపర్ణ, ఏవో వెంకటేశం , డిసిసి ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, నాయకులు జనార్దన్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాజశేఖర్, సుభాష్‌రెడ్డి, అశ్వకలి యాదిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఏఈవోలు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్త

**శంకర్‌పల్లి, జులై 18 (ప్రభన్యూస్) :** రైతును రాజుగా చేయడ మే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, ఏకకాలం లో లక్ష రూపాయల వరకు రైతులకు రుణ మాఫీ చేసిన రేవంత్ రెడ్డి నిజమైన రైతు బాంధవుడు అని కాంగ్రె స్ పార్టీ శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు మున్సిప ల్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు ప్రకాష్ గుప్త అన్నారు శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షాన ఉంటుందని మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు గతంలో ఏకకాలంలో రుణమాఫీ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో చేసిన రోజులను జ్ఞాపకం చేసుకుంటూ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ చేయడం చూస్తుంటే తెలంగాణ రాష్ట్రానికి మరో రాజశేఖరరెడ్డి వచ్చినట్లు సంబరాలు చేసుకుంటున్నామని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి నాయకులు కృష్ణారెడ్డి వెంకట్ రెడ్డి బల్వంత్ రెడ్డి శ్రీధర్ గౌడ్ మోహన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో సంబురాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శవంతంగా నిలబడింది.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, నాయకులు

**శంకర్‌పల్లి, జులై 18 (ప్రభన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్, ఒకేసారి రైతు రుణాన్ని మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, హర్షం వ్యక్తం చేస్తున్న మండల పరిధిలోని రైతులు, రైతులకు అండగా నిలబడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మరోసారి రుజువైందని మండల పరిధిలోని రైతులు ఆనందంతో అంటున్నారు. ఈ నెల చివరి వరకు లక్ష 50 వేల రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు, వచ్చేనెల 15వ తేదీ కల్లా రెండు లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో మండల పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఆగస్టులో రుణమాఫీ చేస్తావన్న ప్రభుత్వం జూలైలోనే రుణమాఫీ చేయడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతక ు నిదర్శనమని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు, 2148 మంది రైతులు 11 కోట్ల 62 లక్షల 58 వేల పైచిలుకు మొత్తాన్ని మండల పరిధిలోని రైతులకు రుణమాఫీ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. లక్షలోపు రుణాలను మాఫీ చేయడం ఇచ్చిన మాటకు నెలరోజుల ముందే మొదటి విడత లక్ష లోపు రుణాలను మాఫీ చేసే కార్యక్రమాన్ని రైతులు ఆసక్తిగా గమనించారు. గత ప్రభుత్వం విడతల వారీగా చేస్తూ ఏదీ సరిగ్గా చేయలేదని ఒకే దఫా లక్ష రూపాయలు ఊహించలేని వ్యవహారమని రెండు లక్షల రూపాయల రుణమాఫీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శవంతమైన ప్రభుత్వంగా నిలబడ బోతున్నదని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ గుప్త, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, నాయకులు బొల్లారం వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, గోవిందమ్మ గోపాల్ రెడ్డి, అధికారులు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చైతన్య, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు రామకృష్ణారెడ్డి, రమ్య, మౌనిక, షీలా, రైతులు అనంతరెడ్డి, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.మండల స్థాయి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు సహకరించిన మోకిల గ్రామ మాజీ సర్పంచ్ సుమిత్రా మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వ్యవసాయ శాఖ అధికారులు. కార్యక్రమ నిర్వహణ కోసం ఆమె తన పూర్తి సహాయ సహకారాన్ని అందజేశారని వారు పేర్కొన్నారు.

**మా ప్రభుత్వ కార్యక్రమం ఆనందంగా సహకరిస్తాం : సుమిత్ర మోహన్ రెడ్డి మోకిలా గ్రామ మాజీ సర్పంచ్.**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రైతుల అరగోషలను తీర్చే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని మోకిల రైతు వేదికలో మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులకు ఆమె అభినందనలు తెలిపారు, మోకిల లో జరిగిన కార్యక్రమానికి చేయూతను అందించడం ఒక బాధ్యతగా భావిస్తానని ఆనందంగా చేయుత అందించానని ఆమె పేర్కొన్నారు.

# ప్రమాదవశాత్తు ఎలక్ట్రిషన్ మృతి


మృతి చెందిన నాగేష్

**చేవెళ్ల, జులై 18 (ప్రభన్యూస్)** : ఇంట్లో ఎలక్ట్రిషన్ పని చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఎలక్ట్రిషన్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా అనంతగిరి పల్లికి చెందిన ఉమ్మెంతల నాగేష్(40) గత కొన్ని సంవత్సరాలుగా చేవెళ్లలోని రంగారెడ్డి కాలనిలో నివాసం ఉంటూ ఎలెక్ట్రిషిన్ పనిచేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఎలెక్ట్రిషిన్ పనిలో భాగంగా గురువారం ఓ ఇంట్లో ఎలెక్ట్రిషిన్ పనిచేస్తున్నాడు. కాగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. దీనితో అతను స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే అతని సహాయకులు, ఇంటి యజమాని అతనిని చేవెళ్లల్లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నాగేష్ ను పరీక్షించిన వైద్యులు ఆసుపత్రికి తీసుకువచ్చేలోపే అతను మృతి చెందాడని తెలిపారు. ఇతనికి భార్య, ఓ బాబు, ఓ పాప ఉన్నారు. శవానికి శవ పరీక్షచేసి శవాన్ని బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అన్నప్రసాద వితరణ

- ఎంపీపీ గీతా రవికుమార్ రెడ్డి


భక్తులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీపీ గీతా

**శంకర్‌పల్లి, జులై 18 (ప్రభన్యూస్) :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని సాయి కాలనీలో నెలకొని ఉన్న శిరిడి సాయిబాబా ఆలయంలో వారం వారం జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహి స్తున్నారు. ప్రతివారం వినూత్నంగా కార్యక్ర మాలను నిర్వహిస్తూ కొలిచిన వారికి కొంగు భారంగా విరాజిల్లుతున్న షిరిడి సాయి ఆలయ ప్రాంగణం లో గురువారం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గీతా రవికుమార్ రెడ్డి శంకర్ పల్లి ఎంపీపీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించి స్వామివారి ప్రతిమను అందజేశారు అందజేశారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.07.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942510118 | నిమ్మల రామ సీత భర్త నిమ్మల గంగాధర్ | తండ్రి చిన్న కోటయ్య కలిండి | 18 393 4 325 ఎం ఎల్ ఆర్ కాలనీ రోడ్డు నెం.4 రామలింగేశ్వర స్వామి గుడి దమ్మాయిగూడ కీసర మండలం నాగారం రంగారెడ్డి తెలంగాణ 500083 | 06/01/2024 | 137,800.2 |
| జూబ్లీహిల్స్ | 103942510540 | జిల్లెల ఎం రెడ్డి | తండ్రి పుల్లా రెడ్డి | ఫ్లాట్ నెం. 406 జెఎల్ఎన్ఆర్ రెసిడెన్సీ ఆర్‌సిఐ రోడ్ వెంకట సాయి ఎన్‌క్లేవ్ జిల్లెలగూడ కెవి తెలంగాణ-500079 | 19/02/2024 | 2,101,422.5 |
| జూబ్లీహిల్స్ | 103942510688 | బండారి ఎస్ గౌడ్ | తండ్రి బండారి | 10-6, ఘట్‌కేసర్, ఆర్‌కె నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-501301 | 11/03/2024 | 608,430.3 |

**వేలం తేది : 29.07.2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్